


# Higher Workings in Master C.V.V.'s System

***Vol. III & IV***

**For Private Circulation and for followers only**

Translation by:
Raveendran Subramanyam
Umakant Akkiraju

**Master CVV's System** (Physical and Non-physical bodies) was the experiment ground for the changes to be made in the Human Format to make the structure immortal. This can be evidenced from the extensive literature left by the Master.

Master CVV extensively and meticulously recorded all the workings and happenings. These writings were in Tamil, English, Telugu, and other unknown languages. Some of the high-level workings were written in simple words of unknown languages. Master CVV Himself translated those into Tamil language. In some parts, communications between different spiritual entities working in Master's System were written as conversations. Some of such writings were fortunately preserved. Two more volumes (III & IV) of such writings are included in this document. We are working on other volumes.

Along with the originals, this book also contains English and Telugu translations.

We are immensely grateful to ***Sri Kambhampati Narasimha Murthy*** of Hyderabad for sharing the originals with us.

Humble Pranamams to ***Sri Raveendran Subrahmanyam*** of Bengaluru for explaining the meaning of Master's Tamil writings for translations with relentless focus and patience. No words to express our gratitude for his invaluable guidance.

We have attempted to provide line by line translation to the best of our ability. We request the followers to read through the invaluable writings to understand the depth of this line.

- Umakantudu

మానవ దేహనమూనాలో సమూల మార్పులు చేపట్టి అమర్త్యదేహముగా నిలుపుటకు చేసిన అత్యున్నత స్థాయి ప్రయోగములన్నీ మాస్టర్ సి.వి.వి. గారి దేహవ్యవస్థలలో మాత్రమే జరిగినట్లుగా వారు వ్రాసి ఉంచిన నోట్స్ ల ద్వారా తెలుసుకొనవచ్చు.

మాస్టర్ CVV గారు ఎంతో వివరముగా జరిగిన చర్యలన్నింటిని వ్రాసి ఉన్నారు. ఇట్టి రచనలు తమిళ, ఆంగ్ల, తెలుగు భాషలలోనే కాక కొన్ని పరిచయం లేని భాషాపదములుగా క్లుప్తముగా వ్రాయబడి ఉన్నవి. అట్టి పదములను మాస్టర్ CVV గారే తమిళములోకి అనువాదము చేసి వ్రాసినారు. వారిలో ఉన్నతస్థాయి ప్రయోగచర్యలను చేపట్టిన శక్తివ్యవస్థల మధ్య సమాచార మార్పిడిని సంభాషణ రూపముగా కొన్ని చోట్ల వ్రాసినారు. లభ్యమయిన అట్టి రచనలలో రెండింటిని (వాల్యూం III, IV) ఈ పుస్తకములో పొందుపరచడమైనది. తదుపరి వాల్యూంల అనువాదము జరుగుచున్నది.

మాస్టర్ గారి స్వదస్తూరిలో ఉన్న తమిళ రచనతో పాటు ఆంగ్ల, తెలుగు అనువాదములు కూడా పొందుపరచడమైనది.

తమిళ రచనలను అందజేసిన ***శ్రీ కంభంపాటి నరసింహమూర్తి,*** హైదరాబాద్ గారికి అనేకానేక కృతజ్ఞతాభివందనములు.
తమిళ రచన అనువాదమును అత్యంత సహనముతో తెలియజెప్పిన ***శ్రీ రవీంద్రన్ సుబ్రహ్మణ్యాం,*** బెంగళూరు గారికి మనఃపూర్వక నమస్సులు. వారి ఇట్టి మార్గదర్శనమునకు సర్వదా కృతజ్ఞులము.

మాస్టర్ గారు వ్రాసిన ప్రతి ఒక్క వాక్యమునకు అనువాదము మా శక్తి మేరకు చేసినాము. అమూల్యమైన ఈ రచనలోని విషయములను తెలుసికొనుట ద్వారా సాధకులు మాస్టర్ C.V.V. గారి యోగమార్గ ఔన్నత్యమును, స్థాయిని, అవగాహన చేసుకోగలుగుతారని మా ఆకాంక్ష.

- ఉమాకాన్తుడు





## Explanation

This literature is widely known as explanation to M Course / Drop Course. The described Course Action is to be understood differently. This course action first happened inside Master CVV's Physical / Metaphysical systems. It was not by any course name practice by the Master. In this literature Master explained every action that happened in His System. The phonetical triggers for testing such actions in the empowered bodies of some of the mediums were recorded and given out as Course Names. It should be clearly understood that these actions are not possible in any other individual's system in the present day.


The construct is in the format of interactive communication as a dialogue between different elements. It is like the brain talking to different organs in the body at the same time for several bodily functions carried out all the time. In the same manner we need understand this description as if the forces that worked in the meta physical layers of Master C.V.V's system were communicating with each other.

## వివరణ

ఈ యోగ సాహిత్యం, M కోర్స్ / డ్రాప్ కోర్స్ యొక్క వివరణగా ప్రచారములో ఉన్నది. ఇందలి విషయములను భిన్న రీతిలో అర్ధము చేసికొనవలసి ఉన్నది. ఈ కోర్స్ చర్య మొదట మాస్టర్ CVV గారి భౌతిక / పారభౌతిక దేహవ్యవస్థలలో జరిగినదే కాని, వారు కోర్స్ నేమ్స్ సాధన చేయుట ద్వారా కాదు. తమ దేహ వ్యవస్థలో జరిగిన అట్టి ప్రతి ఒక్క చర్యను ఈ రచనలో మాస్టర్ గారు వివరించినారు. సాధికారత కల్పింపబడిన మీడియంల దేహ వ్యవస్థలలో పరిక్షించుట కొఱకు అట్టి చర్యలను ప్రేరేపింపగల శబ్దములను వారు వ్రాసి ఉన్నారు. అవే కోర్స్ నేమ్స్ గా ప్రచారములో ఉన్నవి. మాస్టర్ CVV గారి దేహ వ్యవస్థలో జరిగిన మహోన్నత స్థాయి చర్యలు మరే ఇతర వ్యక్తుల దేహవ్యవస్థలలో సంభవము కాదని తెలిసికొనుట ఆవశ్యకము.

ఇందలి వివరణ, ఒక సంభాషణ వలె ఇవ్వబడినది. భౌతిక దేహభాగములు కనుక తాము నిర్వర్తించు చర్యల గురించి మెదడుతో సంభాషించుచున్నవి అనుకొనిన యెడల అది ఏవిధముగా ఉండునో, అదే మాదిరిగా మాస్టర్ CVV గారి పారభౌతిక దేహవ్యవస్థలలో వివిధ ఫోర్సుల మధ్య జరిగిన సంభాషణగా చూచినచో ఈ రచన కొంతవరకు అవగాహన చేసికొనవచ్చు. గమనించండి





**<u>Naam evvalavo paarttirikkirom. Idu maadiri sareeram engeyum paarttadillai. Idu eppadi srustiyaayittro teriyavillai.</u>**

**<u>We have observed many things. This type of body was never seen. It is not known how this body was created.</u>**

<u>మేము ఎన్నో చూసి ఉన్నాము. ఈ మాదిరి శరీరమును ఎక్కడా చూడలేదు. ఇది ఏ విధముగా సృష్టింపబడినదో తెలియరాలేదు.</u>

- **Kundalini reaction to the process in M's body as mentioned by M.T.A on 24.8.1911**




Vol 3.

7. 6. 11.

C.V.

Vol III Contents. 7.6.1911

**Vol. III** **Contents**

7.6.11





Kumbakonam.
7-6-11.

18th dict.
continued portion.

1

2

3

4





5

M.T.a.

For Master.
CVV

By Vana.

10-5 A.M.

7-6-11

6





**Kumbakonam**
**7.6.11**

3.50 AM

**18th Inst.**
**Continued portion.**
కొనసాగింపబడిన భాగము

For a long time, we (three rays) are remaining in a weak state. We have no form and even for a small task we have no power. Thus they expressed to Ra.Pa.
మేము (మూడు కిరణములము) ఎంతో కాలముగా బలహీన స్థితిలో ఉన్నాము. మాకు రూపము లేదు, ఏదైనా ఒక చిన్న చర్య చేపట్టుటకు కూడా పవర్ లేదని ర.ప. నకు చెప్పినవి.

After forming in the body, for a long time we are in a state of not being able to know the workings of the Power and we have been in this state trying to clear our doubts. These nerves further mentioned to Ra.Pa. that they are not even aware of their own place of presence in a body. Immediately Ra.Pa. mentioned – At least you are present as nerves, but I am in higher level. How can I be brought down to the lower levels. In addition to that, though I am internally in an unstable state, despite the disturbance coming from some practice I am trying not to give more vibration. But I have given a tiny vibration for those doing a lot of practices in Nirvanic Roopam. Being such strong Paramanus, we came in to one body to perform activities. Ra.Pa explained like this to the nerves.
దేహములో మేము ఏర్పడి ఉన్న తరువాత, చాలా కాలము పవర్ యొక్క చర్యలను తెలుసుకోలేని స్థితిలో ఈ విధముగా ఉండి మా సందేహములను నివృత్తి చేసుకునే ప్రయత్నము చేయుచున్నాము. దేహములో తాము ఉన్న ప్రదేశము యొక్క వివరము కూడా తమకు తెలియదని ఆ నరములు తెలిపినవి. వెంటనే ర.ప., మీరు నరములుగా అయినా ఉన్నారు, నేను ఉన్నత స్థాయిలకు చెంది ఉన్నాను. నేను ఏ విధముగా క్రింది స్థాయిలకు రప్పింపబడతాను. అంతేకాక, నేను అంతర్గతముగా అస్థిరతను కలిగి ఉన్నప్పటికీ, ఏదో ఒక సాధన వలన నాకు మరింత అలజడి ఏర్పడుతున్నప్పటికీ, నా ద్వారా ప్రకంపనలు కలగకుండా చూడుటకు ప్రయత్నిస్తున్నాను. నిర్వాణిక్ రూపములో ఉండి అనేక సాధనలు చేయుచున్న వారికి మాత్రము సూక్ష్మ ప్రకంప స్పందన కలిగించుచున్నాను. అంతటి దృఢత్వము కలిగిన పరమాణువులమయిన మేము ఒక దేహములోనికి వచ్చి ఇలా చర్యలు చేపట్టుచున్నాము అని ర.ప ఆ నరములకు తెలిపెను.

Thereafter, Ra.Pa addressed to the three nerves as – O Nerves! I need to proceed to the higher for work. You have the order for not block my proceeding to the higher.
తదుపరి ఆ మూడు నరములను చూచి ర.ప – ఓ నరములారా! నేను ఉన్నత స్తాయిలకు చర్యల కొఱకు వెళ్ళవలసి ఉన్నది. నా మార్గమునకు అవరోధముగా ఉండరాదని మీకు ఆదేశము కలదని తెలిపెను.

Immediately the nerves responded as – Absolutely, you may proceed. We will not be obstructing.
వెంటనే, అటులనే మీరు ధారాళముగా వెళ్ళవచ్చును. మేము అవరోధముగా ఉండము అని నరములు తెలిపినవి.

Acknowledging it, together with the small nerves Ra.Pa. proceeded to the Higher portions.
ర.ప అందుకు సమ్మతించి, చిన్న నరములను కూడా తీసికొని ఉన్నత భాగములకు వెళ్లసాగినది.

| | |
|---|---:|
| For Master | M.T.A |
| CVV | 10-5AM |
| By Venca | 7-6-11 |





Kumbakonam.
7-6-11

4-20 P.M.

19th Inst-

astral

1- to 6.

7

8

9

10

11

12

13





[illegible]

14

[illegible]

15

[illegible]

M.T.A.

For Master.

CVV

7 - 30 AM.

By Venu.

9 - 6 - 11.

16

**Kumbakonam**

**4.20 PM** **7.6.11**

**19th Inst.**

**Attempt of Ra.Paramanu, while at Higher Section of Astral portion, to realize needed Power and Gnaana to proceed to further heights.**

**ఆస్ట్రల్ నందలి పై భాగములో ఉన్న సమయములో, మరింత పవర్ మరియు జ్ఞానములను పొందుటకు ర.పరమాణు చేసిన ప్రయత్నము గురించి**

1 to 6 Upon successfully arriving, Ra.Pa. attempted to give higher focused thought. Staying at Astral portion, as mentioned before it conceived the focused thought and continued to think over.
విజయవంతముగా వచ్చిన తరువాత మరింత ఉన్నత స్థాయి యోచన చేయుటకు ర.ప. ప్రయత్నించినది. ముందుగా తెలిపినట్లు ఆస్ట్రల్ భాగమున ఉండి, సంకల్పము ఇచ్చుటకు యోచన చేయసాగినది.

While thinking over, *a drop of a Puravin Kaatru arrived at this place.
(*Very High quality Postion)
అట్టి యోచన చేయు సమయములో *ఒక సూక్ష్మ పురవిన్ కాట్రూ ఈ ప్రదేశమునకు వచ్చినది.
(*అత్యంత ఉన్నత స్థానము)

Immediately, observing this, Ra.Pa. came in contact with Puravin Kaatru.
వెంటనే ర.ప. దానిని గమనించి పురవిన్ కాట్రూ నకు ఎదురుపడినది.

Immediately Puravin Kaatru covered Ra.Pa. Now about the narration by Puravin Kaatru.
వెంటనే పురవిన్ కాట్రూ ర.ప ను కప్పివేసినది. అప్పుడు పురవిన్ కాట్రూ చెప్పిన దాని గురించిన వివరము.

O Ra.Pa.! How did I arrive at this place. While I arrived why did you came to me. How did you survive while being before me and possess such strength. If a tiny Kaatru arrives three lakh Lokas will get pulverized. That being the case, how did you survive. Like this Puravin Kaatru communicated.
ఓ ర.ప. నేను ఏ విధముగా ఈ ప్రదేశమునకు చేరినాను. నేను వచ్చిన వెంటనే నీవు ఎందుకు నాకు ఎదురుపడినావు. నా ఎదుట నిలిచి కూడా నీవు నిలదొక్కుకొని ధృఢముగా ఎలా ఉండగలిగినావు. ఒక చిన్న కాట్రూ వస్తేనే మూడు లక్షల లోకములు దూసిపోవునే. ఆ విధముగా ఉన్న ఈ కాలములో నీవు ఎలా తట్టుకోగలిగినావు. ఈ విధముగా పురవిన్ కాట్రూ పలికినది.

Ra.Pa. gave a highly quality reply.
ర.ప. ఒక చక్కని నాణ్యత కలిగిన బదులు ఇచ్చినది.

O Purvin Kaatre! I have enormous strength (courage). I do not perform any work without any instruction / order. I will not make any mistake in any aspect. With high satisfaction of overcoming the objects like Hithu, I am looking for higher level work. As a high-quality reply to my query, you yourself have arrived. That is the reason for your arrival. Do not think of anything else. Conceive thoughts for higher work. Like this it was informed.
ఓ పురవిన్ కాట్రూ, నాకు అధిక ధైర్యము ఉన్నది. నేను ఏ ఒక్క చర్య కూడా తగిన ఉత్తరువు లేకుండా చేయను. నేను ఏ ఒక్క విధముగానూ పొరపాటు చేయను. హితు మొదలైన భాగములను జయించి వచ్చిన సంతోషముతో ఉన్న నేను, మరింత ఉన్నత స్థాయి చర్యల కొఱకు వేచి ఉన్నాను. నేను సంకల్పించి అడిగిన దానికి ఉన్నత నాణ్యతతో కూడిన ప్రత్యుత్తరముగా నీవు వచ్చి ఉన్నావు. అదే నీవు ఇక్కడకు వచ్చుటకు కారణము. మరే విధముగా నీవు యోచించనవసరము లేదు. ఉన్నత స్థాయి చర్యకు సంకల్పించమని తెలిపినది.

7 to 10 Immediately observing Ra.Pa Puravin Kaatru informed that I am responding to many conceived thoughts. For your query it seems there is no response! It is a very satisfying that this much strength has come to you. Like this Puravin Kaatru communicated.
వెంటనే ర.ప. ను చూచి పురవిన్ కాట్రూ, నేను అనేక సంకల్పములకు ప్రత్యుత్తరము ఇస్తూ ఉంటాను. నీ నుంచి వచ్చిన దానికి సమాధానము లేదని చెప్పి ఉన్నాను. అయితే ఇంతటి దృఢత్వము నీకు ఏర్పడి ఉండుట ఎంతో సంతోషకరము. ఆ విధముగా పురవిన్ కాట్రూ చెప్పినది.

Though Puravin Kaatru encompassed it, Ra.Pa. rolled it up and brought it inside.
పురవిన్ కాట్రూ తనని కప్పి వేసి ఉన్నప్పటికీ, ర.ప. దానిని చుట్ట చుట్టి తన లోపలికి తెచ్చుకొనినది.

Observing Ra.Pa., Puravin Kaatru asked as to what it shall do in the higher portion. If a fine thread is found in a bunch of entangled threads, how can it be taken out? You have sucked me inside thinking that Puravin Kaatru may leave.
ర.ప.ను గమనించుచూ పురవిన్ కాట్రూ, నేను పై స్థాయిలకు వెళ్లి ఎటువంటి చర్యలు చేయవలె? చిక్కుపడిపోయి ఉన్న నూలులో, ఒక చక్కని నూలు కనిపిస్తే దానిని ఎలా బయటకు తీయడం? ఈ పురవిన్ కాట్రూ వెళ్లిపోవునేమోనని నీవేమో నన్ను లోపలకు గుంజేసినావు.

Ra.Pa did not give any answer to this. Acknowledging that, Puravin Kaatru said that Seven thousand crores ninety thousand power is given to you. Observing the thoughts, it happily informed as - Utilize this for your work.
ర.ప దీనికి ఏ ఒక్క ప్రతుత్తరము ఇవ్వలేదు. అది గమనించిన పురవిన్ కాట్రూ, నీకు ఏడు వేల కోట్ల తొంభై వేల పవర్ ను ఇస్తున్నాను అని తెలిపినది. దీనిని నీ చర్యలకు ఉపయోగించుకోమని మిక్కిలి సంతోషముతో, ఆ ఆలోచనలను గమనించుచూ తెలిపినది.

11 Thereafter, upon receiving the power, addressing Puravin Kaatru Ra.Pa. communicated as – O Puravin Kaatre! You have given this much power. What kind of work shall I execute that will be suitable for this? Like this Ra.Pa. communicated.
తదనంతరము, అట్టి పవర్ ను అందుకొనిన తరువాత పురవిన్ కాట్రూ ను చూచి ర.ప. – ఓ పురవిన్ కాట్రూ! ఇంతటి పవర్ ను నాకు ఇచ్చి ఉన్నావు, ఇట్టి పవర్ నకు తగిన ఎట్టి చర్యలను నేను చేపట్టవలెను? అని సంభాషించినది.

Immediately, Puravin Kaatru replied happily as – O Ra.Pa! Listen to this reply to what you have asked. Without asking me you are not performing any thought work. Who gave this kind of budhi to you? In a happy state it further mentioned that – I have not come across anyone like you. Now perform the work I have given.
వెంటనే, మిక్కిలి సంతోషించిన పురవిన్ కాట్రూ – ఓ ర.ప.! నీవు అడిగిన దానికి ఇవ్వబడిన ప్రత్యుత్తరమును గమనించు. నన్ను సంప్రదింపక నీవు ఏ ఒక్క సంకల్పమును చేయుట లేదు. ఇటువంటి బుద్ధి నీకు ఎవరు ఇచ్చి ఉన్నారు? అని అడిగి, ఇంకనూ మిక్కిలి సంతోషముతో నీ వంటి వారిని ఒక్కరిని కూడా నేను ఇంతవరకు చూడలేదు. ఇప్పుడు నేను ఇచ్చు చర్యలు చేపట్టమని తెలిపినది.

Immediately Ra.Paramanu replied to Puravin Kaatri as – I am ready to execute whatever work you are going to give.
వెంటనే ర.పరమాణు పురవిన్ కాట్రూను చూచి, నీవు ఇచ్చు ఎట్టి చర్య అయిననూ చేపట్టుటకు సిద్ధముగా ఉన్నాను అని తెలిపినది.

In a contented mode it replied in a courageous manner.
తృప్తి చెంది, ఎంతో ధైర్యముతో ఆ విధముగా పలికినది.

For Master CVV , By Venca

M.T.A
7-30AM, 9.6.11





Kumbakonam.

8-5 A.M. 9-6-11.

20th Inst:

[illegible] Knowledge.

1. to 3. [illegible]

17

[illegible]

18

[illegible]

19

[illegible]

20





21

4.

22

23

5.

24





25

26

27

28

[illegible] force [illegible]

29

2-50 P.M.

[illegible] course [illegible]

30

[illegible]

6. [illegible] mental [illegible]

31

[illegible] mental [illegible] mental [illegible]

32

33

34

**Kumbakonam**
**9.6.11**

**8.5 AM**

**20th Inst.**

The Knowledge that gave the details useful for the higher tasks that ensure radiance of Puravin Kaatru in a finer manner

పురవిన్ కాట్యా సక్రమముగా సిద్ధించుటకై, ఇంతకు ముందు ఇవ్వబడిన చర్యలకు తగు విధముగా ఉపయోగపడు వివరములను ఇచ్చెడి నాలెడ్జి

1 to 3 Narration of Puravin Kaatru
పురవిన్ కాట్యా తెలిపినవి

O Ra.Pa.! I have come to act as your eyes. My giving advice is over. If I observe calmly, it seems even one course could not be completed. If I look into your structure, it seems you intend give thoughts to me. In this manner I am getting work instructions. In a very sincere manner these words were expressed.
ఓ ర.ప! నేను, నీకు నేత్రములుగా ఉండుటకు వచ్చి ఉన్నాను. నేను నీకు చెప్పవలసినది అంతా అయిపోయినది. నిదానముగా గమనించగా, ఒక్క కోర్సు కూడా పూర్తి అవలేదని తెలుస్తున్నది. నీ అంతర్భాగమును (పురవిన్) గమనించగా, నీ యోచనలను నాకు చెప్పవలెనని చూచుచున్నట్లు తెలుస్తున్నది. ఈ విధముగా నాకు సూచనలు చేరుచున్నవి. ఎంతో శ్రద్ధతో అట్టి పదములు ఇవ్వబడుచున్నవి.

Immediately, on receiving those words, Ra.Pa. communicated as – O Puravin Kaatre! You should not conceive such inconvenient thoughts. Yours is a very high position. You have now arrived at a lower portion. Even after coming to the lower portions, the thoughts of previous higher position shall be continued. Higher levels can be reached only in such manner. Do not think of me as a burden. You should treat me in the same way as was done when you were in higher position earlier. Informing like this, and in a worried state thinking that with such a power it is proceeding to the lower levels and that it is not known who provided Puravin Kaatru and other such aspects. The place of your seat is not known. Whatever may be the situation with the small strength that I possess I am putting forward these aspects. I am not trying to prevent Puravin Kaatru now. I am only pleading with Puravin Kaatru to conceive and give me higher level thoughts. Like this Ra.Pa is conceiving thoughts.

ఆ మాటలు విన్న ర.ప. వెంటనే, ఓ పురవిన్ కాట్యా! నీవు ఈ విధముగా సరి కాని ఆలోచనలను చేయరాదు. నీవు ఉండు స్థానము చాల ఉన్నతమైనది. నీవు ఇప్పుడు క్రింది స్థాయిలకు వచ్చి ఉన్నావు. క్రిందిస్థాయిలకు వచ్చినప్పటికీ, నీవు మొదట ఉన్న స్థానములో చేయు విధముగానే సంకల్పించవలెను. నన్ను ఒక భారముగా పరిగణించవలదు. నీవు పై స్థాయిలలో ఉన్నపుడు ఏ విధముమైన భావనను నాపై కలిగి ఉన్నావో అదే విధముగా ఉండుము. ఈ విధముగా తెలియపరచి, ఇంతటి పవర్ తో క్రింది స్థాయిలకు వెళ్ళడము జరుగుచున్నదని ఒకింత కలత చెంది, ఈ పురవిన్ కాట్యాను ఎవరు ఇచ్చినారో తెలియకున్నదని భావింపసాగినది. తాను ఉండు స్థానము కూడా నాకు తెలియదు. ఏది ఏమైనప్పటికీ నాకు గల స్వల్ప దృఢత్వముతో విషయములను తెలియపరచుచున్నాను. పురవిన్ కాట్యాను ఇప్పుడేమీ నిలువరింపదలచలేదు. ఉన్నత స్థాయి సంకల్పములను చేసి నాకు అందించమని మాత్రమే పురవిన్ కాట్యాను కోరుచున్నాను. ఈ విధముగా ర.ప. యోచింపసాగినది.

Immediately, to the place where Puravin Kaatru is present, a vibration occurred, softening, encircling, and shaking happened, giving the earlier held thoughts and it was placed at Ra.Pa. portion.
వెంటనే, పురవిన్ కాట్యా ఉన్న స్థానమునకు ఒక అదురుపాటు ఏర్పడి, మృదుత్వము ఏర్పడి, చుట్టచుట్టబడి, కంపనము ఏర్పడిన దరిమిలా, ముందటి సంకల్పములు ఇవ్వబడి ర.ప. వద్దకు చేర్చబడినది.

4 Immediately, Puravin Katru left all the thoughts it was holding. Addressing Ra.Pa. it said as – Are you not been given thoughts needed for higher levels, though a long time has passed. If this much delay happens how can higher level work happen.
వెంటనే, పురవిన్ కాట్రూ అప్పటి వరకు ఉన్న ఆలోచనలను వదలి వేసినది. ర.ప.ను చూచి – ఎంతో కాలము గడచినది కదా, నీకు ఇంకనూ ఉన్నత స్థాయిలకు కావలసిన సంకల్పములు ఇవ్వబడలేదా, ఇంత ఆలస్యమయినచో పై స్థాయిలలో చర్యలు ఏవిధముగా జరుగగలవు – అని పలికినది.

Immediately Ra.Pa. mentioned that is lost in some thoughts. Ra.Pa. further asked to make room for higher level work quickly.
వెంటనే ర.ప. తాను యేవో ఆలోచనలలో నిమగ్నమయి ఉన్నానని తెలిపినది. ఇప్పుడు శీఘ్రముగా ఉన్నత స్థాయి చర్యల కొఱకు ఏర్పాటు చేయమని ర.ప. అడిగినది.

Immeditely Puravin Kaatru said that it will give only if appropriate replies are given to what all it says. Ra.Pa. agreed to it.
వెంటనే, పురవిన్ కాట్రూ తాను అడుగు వాటికన్నింటికీ తగిన బదులు వచ్చినపుడే తెలియపరచెదననగా, అందులకు ర.ప. ఒప్పుకొనెను.

5 O Ra.Pa! Now carefully listen to the qualitative discourse. Like this Puravin Kaatru mentioned.
ఓ ర.ప ! నేను ఇప్పుడు చెప్పబోవు నాణ్యతతో కూడిన వివరములను శ్రద్ధగా విను అని పురవిన్ కాట్రూ తెలిపినది.

O Ra.Pa. Now you listen to what I am saying. You should oblige me. At present I am trying to explain very high-level tasks. Your behavior should be compatible to those. Like that first information was given. And asked for reply. Immediately Ra.Pa., in a state of not being able to digest this, made an encirclement, felt pulverized and softened, and thereafter became like a cream from butter and respecting the instruction acknowledged it follow.
ఓ ర.ప ! నీవిపుడు నేను చెప్పునదంతా విను. నీవు నాకు అనుగుణముగా వర్తింపవలెను. ఇప్పుడు నేను అత్యంత ఉన్నత కార్యముల గురించి తెలిపే ప్రయత్నం చేసెదను. అందుకు అనుగుణముగా నీ నడవడి ఉండవలెను. ఈ విధముగా మొదటి సమాచారం తెలుపబడినది. ప్రత్యుత్తరం ఇవ్వమని అడుగబడినది. వెంటనే ర.ప., ఈ సమాచారమును జీర్ణించుకోలేని స్థితిలో ఒక భ్రమణమును సలిపి, దూసిపోయినట్లుగా అయి, మృదుత్వము ఏర్పడి, వెన్న వలె అయి, ఇచ్చు సూచనలను వెంటనే పాటించుటకు తన సమ్మతిని తెలిపినది.

Ra.Pa. asked what the second question was.
రెండవ ప్రశ్న ఏమని ర.ప. అడిగెను

Immediately Puravin Kaatru – hereafter you should not conceive low grade thoughts. You should follow what is given by me. Do not think about various lower levels. If you conceive like that you will be stranded there. You must always conceive a very determined (Nischayam) thought. Giving determined thought in a firm manner is not an end. You are the Paramanu at lower lelvel. You must always adhere to Satyam instead of your own words. (Puravin Kaatru never uses the word Satyam. Always uses the word Nischayam. Adhering to Satyam is a phrase belonging to very lower levels. Saying like this Puravin Kaatru took a small nerve of lower level and gave a vibration to it. And asked it to adhere to Satyam and to keep looking for very higher Satyams. Through the nerve the communication was given to that portion.)

వెంటనే పురవిన్ కాట్రూ – ఇకముందు నీవు తక్కువ స్థాయి సంకల్పములు చేయరాదు. నేను ఇచ్చు వాటిని మాత్రమే పాటించవలెను. క్రింది స్థాయిలలో జరుగుచున్న విషయముల గురించి ఆలోచింపరాదు. ఆ విధముగా ఆలోచించిన యెడల అక్కడనే నిలచిపోగలవు. అధిక నిశ్చయత్వముతో కూడిన సంకల్పము చేయవలసి ఉన్నది. నిశ్చయ

సంకల్పము సుదృఢముగా చేయడమే కావలసినది అనుకోరాదు. నీవు క్రిందిస్థాయిలకు చెందిన పరమాణువై ఉన్నావు. నీవు చెప్పు మాటల కంటే, సత్యమునకే నీవు కట్టుబడి ఉండవలెను.(పురవిన్ కాట్రూ సత్యము అను మాటను ఉపయోగించదు. నిశ్చయము అను పదమునే ఉపయోగించును. సత్యమునకు కట్టుబడి ఉండటము అనేది చాలా క్రిందిస్థాయిలలో ఉపయోగింపబడే మాట. ఆవిధముగా తెలిపిన పురవిన్ కాట్రూ, క్రింది స్థాయిలలోని ఒక చిన్న నరమును తీసికొని, దానికి ఒక అదురుపాటును కల్పించి, సత్యమునకు కట్టుబడి ఉండు, ఉన్నత సత్యముల కొఱకు గమనింపుమని ఆ స్థానములోని నరములన్నింటికి తద్వారా తెలియపరచినది.)

Like this Puravin Kaatru informed to Ra.Pa.
ఈ విధముగా పురవిన్ కాట్రూ, ర.ప.నకు తెలిపినది.

**The course given by me will have three qualities. Nischayam, Nishkapatam, Athi Slyaakyam.**
**నేను ఇచ్చు కోర్సునకు మూడు గుణములు ఉండును. నిశ్చయము, నిష్కపటము, అతి శ్లాఘనీయము.**

It shall be contained in Nishchayam. Saying like this, it encircled to hold the cause that is present in the karma, and by giving force to the portion containing three fourths of the Karma further restraining it heavily, it brought out the good portion in it.
అది నిశ్చయములోనే ఉండును. ఆ విధముగా తెలిపి, కర్మ అంతర్భాగముగా గల కారణమును చుట్టుముట్టి నిలువరించి, మూడు వంతుల కర్మ ఉన్న భాగమును ఫోర్సు ద్వారా తీవ్రముగా నిర్బంధించి, అందలి చక్కని భాగమును వెలుపలకు తెచ్చినది.

2.50 PM

After purifying, I am giving the third message. Listen carefully. It further mentioned that the thoughts or concepts related to the favored Gods (Devadhi Devargal), preferred deities shall not be entertained here once enrolled for the courses given by me.
శుద్ధపరచిన తరువాత, మూడవ విషయము తెలుపుచున్నాను, శ్రద్ధగా విను. నేను ఇచ్చుచున్న కోర్సు చేపట్టిన తరువాత, ఇంతకు ముందు ఇష్టపడిన దేవాదిదేవుళ్ళు, ఇతర ఇష్టాయిష్టములకు చెందిన భావనలను ఇక్కడ కలిగి ఉండరాదు.

For that Ra.Pa. responded that after coming to this work, from now onward firmly decided to follow accordingly heartily. All other principles were clearly avoided. Nischayam, nischyam. It concurred that all those were left honestly.
అందుకు ప్రత్యుత్తరముగా ర.ప. – ఈ చర్యలకు వచ్చిన తరువాత ఇక ముందు మనోబంధమును దీనియందే కలిగి ఉండెదను. ఇతర భావనలను శుభ్రముగా వదలివేయుట జరుగును. నిశ్చయం, నిశ్చయం. వాటినన్నింటిని నిజముగానే వదలివేసినానని తెలిపినది.

6 Thereafter Puravik Kaatru addressed Ra.Pa. to observe mental portion. What is in there. Proceed to the vacant place in that and stay at that place. Like this it advised.
తదనంతరం ర.ప. ను చూచి పురవిన్ కాట్రూ, అదిగో నీ యొక్క మెంటల్ భాగమును గమనింపుము. అక్కడ ఏమి ఉన్నది? అక్కడ ఏ ప్రదేశములో ఖాళీ ఉన్నదో ఆ చోటుకి వెళ్లి నిలువుమని తెలిపినది.

Immediately, after encircling and releasing the Astral determination, at the time of proceeding to the mental portion Ra.Pa gave vibrations to each of the nerves and reached the mental portion in a speedy manner.
వెంటనే, ర.ప., ఒక చుట్టుచుట్టి, ఆస్ట్రల్ లో ఉన్న ధృఢత్వమును వెలికి తెచ్చి, మెంటల్ భాగమునకు వెళ్ళు సమయములో ప్రతి ఒక్క నరమునకు ప్రకంపనలను కలిగించుచూ అతి వేగముగా మెంటల్ భాగమునకు చేరినది.

Immediately Puravin Kaatru strengthened, in a proper and adequate manner, all that was softened earlier. Immediately it also proceeded to the mental portion.
వెంటనే పురవిన్ కాట్ర్యా, గతములో తాను మృదుత్వమును కలిగించిన భాగమునకు తగిన విధముగా గట్టితనమును ఇచ్చినది. వెంటనే తను కూడా మెంటల్ భాగమునకు చేరినది.

7 Puravin Kaatru addressed Ra.Pa. thus.
ర.ప.నకు పురవిన్ కాట్ర్యా ఈ విధముగా తెలుపసాగినది.

O Ra.Pa! Please listen to what I am going to say.
ఓ ర.ప. ! నేను ఇప్పుడు చెప్పేది విను.

At all times all you have got more work in the lower portion.
అన్ని కాలములలో, క్రింది స్థాయిలలో చర్యలు చేపట్టుటే నీవు అధికముగా చేయునది.

With the most praiseworthy materials, with many objects that cause pleasantness, with pure qualities, you are going perform the work in the sincerest manner. Purifying like this, I will give many qualities and higher powers. Be focused on your work. Since I have come to you, due to your high compulsion I have given these powers. Puravin Kaatru further instructed to use these with devotion and carefulness.
అధిక శ్లాఘనీయ పదార్థములతోనూ, మనోరంజితమైన అనేక వస్తువులతోనూ, సద్గుణములతోనూ, నిష్కపటముగా నీవు చర్యలు చేపట్టబోవుచున్నావు. ఈ విధముగా శుద్ధపరచిన దరిమిలా, నేను ఎన్నెన్నో గుణములను, ఉన్నత పవర్ లను నీకు ఇచ్చెదను. నీవు చేయు చర్యల యందు శ్రద్ధ కలిగి ఉండుము. నేను నీ వద్దకు వచ్చిన కారణముగానూ, నీవు ఇచ్చిన అధిక నిర్బంధము వలననూ, ఈ పవర్స్ అన్నింటినీ నీకు ఇచ్చుచున్నాను. నీవు భయభక్తులతో, భద్రముగా వీటిని ఉపయోగించుకొనమని పురవిన్ కాట్ర్యా ఉత్తర్వు ఇచ్చినది.

M.T.A

Kumbakonam.

9-15 P.M. 9-6-11.

21st Dual

1.

35

36

2.

37





38

39

40

41

42

43

10. A.M.

10-6-11.

44

5-30 P.M. 10-6-11

7.

45

[illegible]

[illegible] mental [illegible]

11. [illegible]

46

[illegible]

M.T.A.

For Master.

CVV

By Venu

47

**Kumbakonam**
**9.6.11**

**7.15 PM**

**21st Inst.**
**About Ra.Pa. addressing Puravin Kaatru**
**పురవిన్ కాట్రూను చూచి ర.ప. చెప్పినదాని గురించి.**

1 *Addressing Puravin Kaatru, Ra.Pa. mentioned as – O Puravin Kaatru! You have imbibed your qualities in me. You have enriched my intellect with many qualities. Even after giving so much of firm determination, still you are lacking confidence in me.
పురవిన్ కాట్రూను గమనించుచూ ర.ప. – ఓ పురవిన్ కాట్రూ! నీ యందలి గుణములను నాలో నింపివేసినావు. ఇంకనూ అనేక గుణములకు కావలసిన బుద్ధిని ఇచ్చినావు. ఇంతటి నిశ్చయమును నాకు ఇచ్చి కూడా, ఇంకనూ నాపై విశ్వాసము ఉంచుటలేదు అని పలికినది.

O Ra.Pa! Though I am informing this much, there is no guarantee whatsoever. Once you go to the lower levels, within a minute your thoughts (budhi) will change.
పురవిన్ కాట్రూ - ఓ ర.ప! నేను ఇవి అన్ని చెప్పినప్పటికీ అన్నీ జరుగవలెనని లేదు. నీవు క్రింది స్థాయిలకు వెళ్ళిన తరువాత ఒక నిముషములో నీ బుద్ధి మారిపోగలదు.

*To be part of previous instruction
ముందటి సూచనలలో చేర్చవలసిన భాగము

2 Details given thereafter about enhancing the healthy portions to a very praiseworthy level.
తదనంతరము, ఆరోగ్యవంతమైన భాగములను మరింత శ్లాఘనీయ స్థాయికి చేర్చుటకు ఇవ్వబడిన వివరములు.

Careful, careful. Behave in an elegant manner on worldly matters. In larger concepts do not show the thoughts of small nerves. When Puravin Kaatru is here, if a small nerve like thought happens then Puravin Kaatru will go away. Like this it was told to Ra.Pa.
భద్రం, భద్రం. ప్రాపంచిక విషయములలో ఉన్నతముగా వర్తించుము. ఉన్నత భావముల విషయములలో ఒక చిన్న నరము వలె ఆలోచనలు చేయవద్దు. పురవిన్ కాట్రూ ఇక్కడ ఉన్న సమయములో అట్టి చిన్న నరములు చేయువంటి ఆలోచనలు చేసినచో, పురవిన్ కాట్రూ నిష్క్రమించునని ర.ప.నకు తెలియజేయబడినది.

In addition, with the quality that you have, if you conceive such thoughts, you will form the way to lower levels. It will be dangerous to the power you possess. If such danger happens it will not spare you. Like the power you possess in higher levels, lower-level thoughts also will have such power which will be harmful to your life. Carefully perform the tasks. Give me a certainty for that. Like this Puravin Kaatru mentioned to Ra.Pa.
అంతేకాక, నీలో ఉన్నటువంటి శుద్ధత్వమునకు అటువంటి ఆలోచనలు కలిగినచో, చాల క్రింది స్థాయిలకు వెళ్లిపోవుటకు మార్గము నీవే ఏర్పరచుకొనుట జరుగును. నీవద్ద ఉన్నటువంటి పవర్ నకు అది చాలా పెద్ద అపాయమును కలిగించును. అటువంటి అపాయము కనుక కలిగినట్లయితే అది నిన్ను కూడా విడువదు. నీకు ఉన్నత స్థాయిలలో ఎటువంటి పవర్ ఉన్నదో, క్రింది స్థాయిలలోని అట్టి పవర్ నీ ప్రాణమునకు చాలా పెద్ద హాని కలిగించగలదు. చాలా జాగురూకతతో చర్యలు చేపట్టుము. ఆ విధముగానే చేసెదనని నాకు నిశ్చయముగా తెలుపుము, అని పురవిన్ కాట్రూ ర.ప. ను చూచి తెలిపినది.

Immediately Ra.Pa. informed that it has given certainty as required. Though confirmed, it mentioned that there is a reason for seeking such power for your work. Thereafter, it further mentioned – Nischayam, nischayam. I have considered what you mentioned carefully. All my thoughts are left at your disposal. I have handed over my life to you. I will not deviate from your instructions. Nischayam, Nischayam. Like this it replied.

వెంటనే, ర.ప. తననుంచి కావలసిన నిశ్చయమును ఇచ్చినానని తెలిపినది. ఆ విధముగా ఇచ్చినప్పటికీ చేపట్టవలసిన చర్యల కొఱకు అటువంటి పవర్ ను తెప్పించుకొనుటకు తగిన కారణము ఉన్నదని తెలుపుచూ, తరువాత నిశ్చయం, నిశ్చయం, నీవు తెలిపినవి అన్నీ కలిగి ఉండెదను. గమనించుకొనుచు వీటిని కలిగి ఉంటున్నాను. నా యొక్క సంకల్పములు అన్నీ కూడా నీ స్థానమంతటా వ్యాపింప చేసి ఉంచినాను. నా ప్రాణమును కూడా నీకు అప్పగించినాను. నీవు ఇచ్చు సూచనలను ఎట్టి పరిస్థితులలోను విడువను. నిశ్చయం, నిశ్చయం అని తెలిపినది.

Immediately Puravin Kaatru replied as – I will not believe your words. Demonstrate your nischayam in your actons. Like this Puravin Kaatru replied to Ra.Pa.
వెంటనే పురవిన్ కాట్రూ, నీవు తెలుపునది ఏదియు నేను నమ్మజాలను. నీలో ఉన్న నిశ్చయత్వమును చక్కగా నీ చర్యలలో చూపించు అని పురవిన్ కాట్రూ ర.ప.నకు తెలిపినది.

For that Ra.Pa. replied as – For every instruction you are asking for an oath and then for a verbal reply. However, I possess such quality to give reply. Saying that, it took out the life that was purified by Puravin Kaatru and placed it at the disposal of Puravin Kaatru and conveyed as – Here is my oath. I am placing my life in your hands. There is nothing more that I can do. For more confirmation hereafter my life itself is kept at stake. Whatever instruction given will be followed scrupulously. Hereafter I will perform my tasks without any flaw. Like this Ra.Pa. communicated.
అందుకు బదులుగా, ర.ప. , ప్రతి ఒక్క సూచనకు ముందు సత్యముగా పాటించవలెనని ప్రతిజ్ఞ తీసికొనుచున్నావు. తరువాత మరల మాటల రూపముగా ప్రత్యుత్తరము ఆశించుచున్నావు. అయితే అటువంటి సంకల్పము చేయుటకు ఈ స్థానములో తగిన నాణ్యత కలదు. ఈ విధముగా తెలిపి, పురవిన్ కాట్రూ శుద్దపరచిన ముఖ్యమైన ప్రాణమును వెలికి తీసి, వేరుపరచి పురవిన్ కాట్రూ నకు అప్పగించి సత్యం, సత్యం నా ప్రాణమునే నీకు పణంగా ఇచ్చుచున్నాను. ఇంతకు మించి చేయగలిగినది ఏమీ లేదు. అధికమైన నిజ విశ్వాసము కొఱకు నా ప్రాణమునే పణంగా పెట్టినాను. నీవు ఇచ్చు సూచనలను అన్నింటినీ, నిష్టగా సత్యముగా పాటించెదనని తెలుపుచూ ఇక ముందు నాచే జరుపబడు చర్యలలో ఎట్టి లోపమూ లేకుండా చూచెదనని ర.ప. తెలిపినది.

About the quality narrated by Puravin Kaatru. O Ra.Pa.! Hereafter, for proceeding to higher portions, don't we need to follow very high standards? Like this Puravin Kaatru mentioned.
పురవిన్ కాట్రూ తెలిపిన గుణముల గురించి. ఓ ర.ప.! ఇకముందు ఉన్నత భాగములకు వెళ్ళుటకు మనము అత్యున్నత నాణ్యతా ప్రమాణములను పాటించనవసరము లేదా! అని పురవిన్ కాట్రూ పలికినది.

Ra.Pa. you have conceived very noble thoughts and compatible these three - Sukrutam, Surorvairyam, Prastharavyam.
చక్కని సంకల్పములు చేయుచున్న ఓ ర.ప., సుకృతం, సురోర్వైర్యం, ప్రస్తరవ్యం అను మూడింటికి తగిన విధముగా అవి ఉన్నవి.

10 A.M Practice. సాధన

2 hours calmly 2 గంటల పాటు సావకాశముగా

10.6.11

5.30 PM 10.6.11

7 You will be taken to the budhic portion. Be ready with all needed strength.
నీవు బుద్ధిక్ భాగమునకు తీసుకొని వెళ్ళబడతావు. అందులకు అవసరమైన అన్నింటినీ సిద్ధముగా, ధృఢముగా ఉంచుకొనుము.

Thereafter Puravin Kaatru purified and strengthened the supports needed for budhic portion.

తదనంతరం, బుద్ధిక్ భాగమునకు అవసరమైన ఆధారములన్నింటిని పురవిన్ కాట్యూ శుద్ధపరచి ధృఢముగా చేసి ఉంచినది.

Thereafter Puravin Kaatru proceeded to budhic portion, selected, and purified a place for Ra.Pa. thereat and made it convenient in all parts.
తదుపరి, పురవిన్ కాట్యూ నేరుగా బుద్ధిక్ భాగమునకు వెళ్లి, ర.ప. అక్కడకు వచ్చి నిలుచుటకు ఒక ప్రదేశమును ఎంచి, ఆ ప్రదేశమును శుద్ధపరచి అందలి సకల భాగములనూ సౌకర్యవంతముగా ఉండు విధముగా చేసినది.

Later it returned to the mental portion, and mentioned to Ra.Pa. that it purified by giving a lot vigour.
తరువాత, అది మెంటల్ భాగమునకు తిరిగివచ్చి, ఎంతో అధిక విగర్ ను ఇచ్చుట ద్వారా అంతటిని శుద్దపరచినానని ర.ప. నకు తెలిపినది.

11 Then addressed Ra.Pa as – While proceeding to the budhic portion after softening, note that a big nerve is present in the place where you stand. While passing by that nerve do not soften it in a hurried manner. As promised earlier follow strictly.
తరువాత, ర.ప.ను చూచి, నీవు మృదుత్వమును పొంది వెళ్ళు సమయములో బుద్ధిక్ స్థానములో నీవు ఉండు ప్రదేశములో ఒక పెద్ద నరము ఉన్నదని గమనించుకొనుము. ఆ నరమును దాటి వెళ్ళు సమయములో హడావిడిగా, వేగముగా దానిని మెత్తపరచవలదు అని తెలిపినది. ఇంతకు ముందు హామీ ఇచ్చినటులుగా, ఇవ్వబడిన సూచనలను ఖచ్చితముగా అనుసరింపుము.

For Master CVV By Venca MTA





Kumbakonam.
10-6-11.

7-15 P.M.

22nd Dust.

[illegible]

1- [illegible]

48

[illegible] press [illegible]

49

[illegible]

50.

[illegible]

8. AM. 11-6-11.

5- [illegible]

51 51

52

53

54

55

56

9. A.M. 12.6.11.

57

58

59

60

61

62

**Kumbakonam**
**10.6.11**

**7.15 PM**

**22nd Inst.**
**About Ra.Pa. proceed to buddhic portion**
**ర.ప. బుద్ధిక్ భాగమునకు వెళ్లడము గురించి**

1 Addressing Ra.Pa., Puravin Kaatru mentioned as –
ర.పను చూచి పురవిన్ కాట్రూ,

U Ra.Pa.! Now is the time to proceed to budhic portion. Hereafter do not stay in this spot.
ఓ ర.ప. ! నీవు ఇప్పుడు బుద్ధిక్ భాగమునకు వెళ్ళవలసిన సమయము. ఇకముందు ఈ ప్రదేశములో ఉండవలదు.

Immediately, Ra.Pa. agreed to that and with a very high speed encircled, gave a press, took Astral form and crossed the budhic portion.
వెంటనే ర.ప. సరి అని సమ్మతించి అధిక వేగముతో ఒక చుట్టుచుట్టి, ఒత్తిడి కలిగించి, ఆస్ట్రాల్ రూపము పొంది బుద్ధిక్ భాగమును దాటి వేసినది.

Thereafter, while Puravin Kaatru was thinking about proceeding to the budhic portion, all the small nerves collectively addressed Puravin Kaatru as,
తరువాత, బుద్ధిక్ భాగమునకు వెళ్ళవలెనని పురవిన్ కాట్రూ యోచన చేయు సమయములో, చిన్న నరములన్ని ఒకటిగా చేరి, పురవిన్ కాట్రూను చూచి

O Puravin Kaatre! You have given many advises and sent Ra.Pa. Now observe, the support nerves were softened.
ఓ పురవిన్ కాట్రూ! నీవు ర.ప.నకు ఎన్నో యుక్తములను చెప్పి పంపినావే, ఇదిగో గమనించు, ఇచ్చట ఆధారముగా ఉన్న నరములన్నింటినీ మెత్తపరచివేసినది.

Immediately Puravin Kaatru addressed as – O Smaller Nerves! It is coming from lower levels. However nicely explained, it will go like that only. Now I will come and strengthen it.
వెంటనే పురవిన్ కాట్రూ, ఓ చిన్న నరములారా! అది చాల క్రింది స్థాయి నుంచి వచ్చినది. ఎంతో వివరముగా చెప్పినప్పటికీ వెళ్ళు తీరులో ఆ విధముగానే వెళ్ళును. ఇదిగో నేను వచ్చి గట్టిపరచుతాను అని తెలిపినది.

Smaller Nerves accepted and proceeded to their respective positions.
చిన్న నరములు సరి అని సమ్మతించి వారి వారి స్థానములకు చేరినవి.

8 AM 11.6.11

5 Immediately Puravin Kaatru started off and arrived at the first nerves and addressed as
వెంటనే పురవిన్ కాట్రూ బయలుదేరి, మొదటి నరములు ఉన్న స్థానమునకు వచ్చి,

O Smaller Nerves! You seem to be very perturbed! Now I have come to strengthen you. Strengthening now.
ఓ చిన్న నరములారా! మీరు అధిక విచారముతో ఉన్నట్లున్నారు. ఇదిగో నేను గట్టిదనమును కలిగించుటకు వచ్చినాను. ఇదిగో గట్టిపరచుచున్నాను అని పలికినది.

Immediately with a rush, releasing all the speed, entire softened position was strengthened.
వెంటనే ఒక రష్ ని ఇచ్చుచూ, వేగమంతటిని విడుదల చేసి మెత్తపడి పోయిన భాగములన్నింటిని గట్టిపరచినది.

6 Later it proceeded to higher level. In that place, three rays were observed in the Hithu portion. Immediately on observing these Puravin Kaatru addressed as – O Rays in Hithu portion! Who placed you in this portion. How are you able to remain here.
తరువాత, ఉన్నత భాగములకు వెళ్ళినది. ఆ ప్రదేశములో హితు వద్ద మూడు రేస్ ఉండెను. వెంటనే పురవిన్ కాట్ర్యా చూచి ఓ హితు రే లారా! మిమ్ములను ఎవరు ఈ ప్రదేశములో ఉంచినారు. మీరు ఏ విధముగా ఇచ్చట నిలిచి ఉండగలిగినారు.

Immediately the three Rays replied as – We are in a perturbed state without any direction and very frightened as Hithu base is not available, we are unable to do anything. For conceiving higher thoughts, we have nothing to proceed with.
వెంటనే మూడు రే లు, ఒక ఆలోచన అనేదే తెలియని స్థితిలో కొట్టుమిట్టాడుచూ ఎంతో భయపడి, ఆధారముగా ఉండవలసిన హితు కూడా లేని స్థితిలో మేము ఏమి చేయుటకైనా అశక్తులముగా ఉన్నాము. ఉన్నతమైన ఆలోచన ఒక్కటైనా చేయలేని స్థితిలో మేము ఉన్నామని హితు స్థానము నందలి మూడు నరములు తెలిపినవి.

Immediately Puravin Kaatru responded as – If purified in a proper way the bad will automatically come out. Saying this, it thought of the reason for these to be present in place.
వెంటనే, పురవిన్ కాట్ర్యా, చక్కగా శుద్ధ పరచిన యెడల చెడు అంతయూ తనంతట తానుగా బయటకు వెళ్లి పోవునని తెలుపుచూ, ఏ కారణముగా అవి ఆస్థానము వచ్చి ఉన్నవని యోచన చేయసాగినది.

It then understood that previously when Paramanu was focusing for higher conceptions, to avoid providing more space for that action, the nerves in the lower Hithu portion placed these three as obstruction. O Three Nerves! We do not need your presence definitely here. Why are you here. I will soften you and place you in your previous position in the Hithu.
గతములో పరమాణువు ఉన్నతమైన సంకల్పములను చేయు సందర్భములలో, అట్టి చర్యకు అవకాశమివ్వరాదని హితునకు క్రింది భాగములో ఉన్నటువంటి నరములు, ఈ మూడింటిని అవరోధములుగా ఉంచినవని తెలిసికొనెను. ఓ మూడు నరములారా! నిశ్చయముగా మీ ఉనికి ఈ స్థానములలో అవసరము లేదు.మీరు ఈ స్థానములో ఎందుకు ఉన్నారు. మీకు మృదుత్వమును కలిగించి ఇంతకు మునుపు హితు వద్ద మీరు ఉన్న స్థానమునకు మిమ్ములను చేర్చెదను.

Thereafter the three nerves in the Hithu expressed as – "What can we do, we are not capable of such intellect. We do not know who can give support. By staying here what is the use." In this manner these nerves pleaded with the Puravin Kaatru.
తదుపరి, హితులోని మూడు నరములు, మేము ఏమి చేయగలము, మాకు అంతటి బుద్ధి ఇవ్వబడలేదే, మాకు ఆధారభాగమైనది ఏమిటో మాకు తెలియదు. మేము ఉండి ఏమి ప్రయోజనము అని పురవిన్ కాట్ర్యానకు మొరపెట్టుకొన్నవి.

Immediately Puravin Kaatru proceeded to Buddhic portion in a speedy manner and addressed as – O Ra.Pa. Why are you performing each task like this. If it were like this when will the tasks be completed. Like this it addressed Ra.Pa. in a very compassionate manner. X
వెంటనే పురవిన్ కాట్ర్యా అధిక వేగముతో బుద్ధిక్ భాగమునకు వెళ్లి, ఓ ర.ప.! ఇప్పుడు ఎందులకు ప్రతి ఒక్క చర్యను ఈ విధముగా చేయుచున్నావు. ఈ విధముగా చేసిన యెడల చర్యలు ఎప్పటికి పూర్తి అగునని ఎంతో సౌమ్యముగా ర.ప.ను చూచి పలికినది.

Immediately, in a highly perturbed state it got confused as to what it did. What shall be done if failure happens. Thinking that Puravin Kaatru is in a humbled state, prostrating respectfully, trembling, in a fearful state it proceeded to the place of Puravin Kaatru and with a very high firmness asked like that.

వెంటనే ర.ప. అధిక భయముతో, తాను ఏమి చేసినానో తెలియని స్థితిలో ఉండిపోయినది. ఇప్పుడు విఫలమయిన ఏమి అగునో కదా. పురవిన్ కాట్ర్యా చాలా కరుణాపూరిత భావనతో ఉన్నదని గమనించి, గౌరవ పూర్వకముగా అణుకువగా గడగాదలాడుచు భయోత్పాతముతో కూడిన స్థితిలో పురవిన్ కాట్ర్యా ఉన్న ప్రదేశమునకు చేరి అధిక నిశ్చయముతో ఆ విధముగా అడిగినది.

Immediately Puravin Kaatru arrived at the place of earlier mentioned three nerves,
వెంటనే పురవిన్ కాట్ర్యా ముందు తెలిపిన మూడు నరములు ఉన్న ప్రదేశమునకు వచ్చి,

9 AM 12.6.11

Brought Ra.Pa. along and placed it together with the three nerves.
ర.ప.ను కూడా తనతో తీసుకోని వచ్చి మూడు నరములతో పాటు నిలిపినది.

Immediately, it sent in Ra.Pa. and asked to purify the place.
వెంటనే ర.ప.ను అందులోనికి పంపి శుద్ధపరచమని తెలిపినది.

Immediately Ra.Pa. proceeded, observed everything, and arrived at the place of Puravin Kaatru and addressed as – O Puravin Kaatru, if these three nerves were to be purified, the purification has to be done till the supporting point in the Hithu portion. We have arrived at this place with great difficulty. In a very worried state it expressed to Puravin Kaatru that again they need to proceed to the lower levels. In addition, whether will come to this work once again, whether we will come back or not to these higher levels. Like this in a worried state it expressed.
వెంటనే ర.ప. వెళ్లి, చూచి పురవిన్ కాట్ర్యా ఉన్న ప్రదేశమునకు తిరిగి వచ్చి, ఓ పురవిన్ కాట్ర్యా, ఇప్పుడు ఈ మూడు నరములను శుద్ధపరచవలెనంటే వీటికి ఆధారముగా ఉన్న హితు ప్రదేశము వరకు శుద్ధపరచవలెను. మనము ఎంతో కష్టపడి ఈ ప్రదేశమునకు వచ్చినాము కదా తిరిగి క్రింది స్థాయిలకు వెళ్ళవలెనా అని అధిక విచారముతో పురవిన్ కాట్ర్యాతో పలికినది. అంతేకాక తిరిగి ఈ పని కొఱకు ఉన్నత భాగములకు రాగలమా లేదా అని అధిక విచారముతో వ్యక్తపరచినది.

Immediately Puravin Kaatru observed Ra.Pa and addressed as – O Ra.Pa.! What can we do now. Despite repeated advise, dereliction happened. Now, let us proceed to the support point in the Hithu portion, and once again from the lower portion commence softening.
వెంటనే పురవిన్ కాట్ర్యా ర.ప.ను చూచి, ఓ ర.ప.! ఇప్పుడు ఏమి చేయగలము. ఎంతో చెప్పినప్పటికీ పొరపాటు జరిగినది. ఇప్పుడు హితులోని ఆధారభాగమునకు వెళ్ళెదము రమ్ము. ఆ భాగము నుంచి తిరిగి మృదుత్వమును కల్పించుట ప్రారంభించెదము అని పలికినది.

Immediately Puravin Katru and Ra.Pa. arrived at the lower portions.
వెంటనే పురవిన్ కాట్ర్యా, ర.ప. క్రింది భాగమునకు వచ్చినవి.

Immediately, Puravin Kaatru addressed Ra.Pa as – Do not perform as earlier. This is the support portion. Performing high softening of nerves of Hithu portion, without leaving any part thereof, release them. Follow my instructions scrupulously. Like this Puravin Kaatru informed Ra.Pa. duly showing the base portion of the Hithu.
వెంటనే, ర.ప.ను చూచి పురవిన్ కాట్ర్యా మునుపటి మాదిరిగా చేయవలదు. ఇదే ఆధారభాగము. హితులోని నరములకు అధికముగా మృదుత్వమును కలిగించి, కొంచెం కూడా విడువక వాటిని విముక్తం చేయుము. నేను చెప్పునది అంతయూ విని నిశ్చయముగా పాటించమని ఆ ఆధారభాగమును చూపుచూ ర.ప.తో పురవిన్ కాట్ర్యా పలికినది.

Based on the advice, immediately Ra.Pa carried out softening from the base portion and on duly receiving the force, while proceeding to the previously held portion, gave a very high process and continued to the budhic portion.
వెంటనే ఇది విన్న ర.ప. క్రింది భాగమునంతటిని తగిన ఫోర్సు అందుకొనిన తరువాత మృదుత్వమును కలిగించి గతములో ఉన్న స్థానమైన బుద్ధిక్ భాగమును చేరుటకు వెళ్ళుచూ అధికమైన ప్రొసెస్ ను అక్కడ ఇచ్చినది.

Later Puravin Kaatru strengthened each place, elevated the base portion and arrived at the budhic place.
తదనంతరం పురవిన్ కాట్రూ ప్రతి ఒక్క స్థానమును గట్టిపరచి, ఆధార భాగమును ఉన్నత పరచి బుద్ధిక్ భాగమునకు వచ్చినది.

For Master CVV
By Venca

MTA

Kumbakonam.

5. PM 12-6-11.

23rd Inst.

Continued portions.

[illegible]

63

[illegible]

64

[illegible]

65

[illegible] mental [illegible]

66





67

68

69

70

71

72

73

74





process

For Master
CVV

By Vema

75

76

**Kumbakonam**
**12.6.11**

**5 PM**

**23rd Inst.**

Continued portion.

**Tasks performed by Puravin Kaatru while proceeding the 2nd time**

**పురవిన్ కాట్రూ రెండవ తడవ వెళ్ళు సమయములో చేపట్టిన చర్యలు**

1 Puravin Kaatru, Ra.Pa arriving at the lower portion of Hithu
పురవిన్ కాట్రూ, ర.ప. హితు యొక్క క్రింది భాగమునకు వచ్చి చేరుట

As advised earlier Puravin Kaatru sent Ra.Pa., and thereafter Puravin Kaatru initially arrived at the Sahasraara portion, and stood at the three nerves part in Idaa portion.
మునుపు చెప్పిన విధముగా పురవిన్ కాట్రూ ర.ప.ను పంపి తదనంతరము పురవిన్ కాట్రూ మొదటగా ఫిజికల్ భాగములో ఉన్నటువంటి సహస్రార వద్దకు వచ్చి ఇడ ప్రక్కన గల మూడు నరముల భాగములో నిలచినది.

Observing the puravin Kaatru, the three nerves addressed as – O Puravin Kaatru! What is the reason for your arrival here, we are aware of the place of your presence. You belong to the force of Ra.Pa. What caused you to arrive to this place.
మూడు నరములు పురవిన్ కాట్రూను చూచి, ఓ పురవిన్ కాట్రూ! నీవు ఎందులకు ఈ స్థానమునకు వచ్చినావు. నీవు ఉండెడి చోటు మాకు తెలియును. నీవు ర.ప.నకు చెందినా ఫోర్సుకు సంబంధముగా ఉన్నావు. నీవు ఎందుకు ఈ ప్రదేశమునకు వచ్చినావు అని అడిగినవి.

Immediately, Puravin Kaatru thought of this and observing them, left a tiny drop of unpleasant matter over them.
వెంటనే పురవిన్ కాట్రూ యోచన చేసి ఆ నరములపై ఒక చిన్న చెడు పదార్థమును ఉంచినది.

Immediately Puravin Kaatru addressed as – O Nerves! Listen to what I am going to say. While bringing purification to the Hithu portion the three nerves remained there itself. Without knowing that, Ra.Pa. released only the Hithu and proceeded to the higher portions.
వెంటనే పురవిన్ కాట్రూ, ఓ నరములారా! నేను చెప్పబోవునది వినండి. హితుభాగమును సరిదిద్ది ఉంచు ప్రక్రియలో మూడు నరములు అచటనే మిగిలిపోయినవి. ఆ విషయము తెలియక ర.ప. హితును మాత్రం విముక్తం చేసి పై స్థాయిలకు వెళ్ళినది.

It came to my knowledge while I was proceeding from the mental portion to the budhic portion for purification. Immediately I called in Ra.Pa and advised to release. Now you are asking. Why did you not ask at that time. Like this it communicated.
వెంటనే నేను మెంటల్ భాగములో ఉండి బుద్ధిక్ భాగమును శుద్ధపరచుటకు వెళ్ళు తరుణములో ఇది తెలియవచ్చినది. వెంటనే ర.ప.ను పిలచి వాటిని విముక్తం చేయమని తెలిపినాను. మీరు ఇప్పుడు నన్ను అడుగుచున్నారు. ఆ విధముగా వెళ్ళు సమయములో ఎందులకు అడిగి ఉండలేదు అని పలికినది.

Immediately the three nerves responded that they have no bad intention in querying like this. But queried since you arrived at my place.
వెంటనే మూడు నరములు, మేము ఏదో కుట్రపూరితముగా ఈ విధముగా ప్రశ్నించుట లేదు. కానీ, నీవు మా స్థానమునకు వచ్చిత చేత ఆ విధముగా అడగవలసి వచ్చినదని పలికినవి.

Immediately Puravin Kaatru accepted the answer and conceived further thoughts. It gave a vibration to the Pa.Paramanu in the higher portion.

వెంటనే పురవిన్ కాట్రూ, సరి అని ఇక పై ఏమి చేయవలెనో యోచించినది. ఇంకనూ పై స్థాయిలో ఉన్న ప.పరమాణువునకు ఒక అడురుపాటును కలిగించినది.

Immediately it (Pa.Paramanu) stood and queried about the vibration.
వెంటనే అది సావధానమై, ఈ అదురుపాటుకు కారణము ఏమి ఉండునని గమనింపసాగినది.

Puravin Kaatru mentioned to Pa.Paramanu that it is destined to perform like this. What is the concern, sahasraaraa is softened at one stage and then strengthened, after removing thoughts in there. Like this Puravin queried Pa.Paramanu.
పురవిన్ కాట్రూ ప.పరమాణువుతో, ఈ మాదిరిగా నేను గతి తీసికొనవలసి ఉన్నది. సహస్రార ఒక స్థాయిలో మెత్తబడి అందలి ఆలోచనలను వెలికి తీసిన తరువాత తిరిగి గట్టిబడి ఉన్నది కనుక దీనికి అభ్యంతరమేమి అని పురవిన్ కాట్రూ ప.పరమాణును అడిగినది.

Immediately it can be done. How much force do you have. You are thinking of softening the Sahasraaraa.
వెంటనే ఏమి చేయవలెను. నీవద్ద ఉన్న ఫోర్సు ఎంత మాత్రము. నీవు సహస్రార వద్దకు వెళ్లి మెత్తపరచ వలెనని యోచించుచున్నావే.

Puravin Kaatru asked (Pa.Paaramanu) as – Render me some of the force you have so that I can carry out softening tasks as needed.
పురవిన్ కాట్రూ, నీ వద్ద ఉన్న ఫోర్సును కొంచెం నాకు అందించుము. తగిన విధముగా మెత్తపరచే చర్యలను నేను చేపట్టుతాను అను పలికినది.

Immediately Pa.Paramanu consented and about the force required for the task. In that, in each ray there are a thousand small rays. Accordingly for a thousand rays how much strength will it hold. For that reason, ten lakhs forty crores force is needed. If this much force is given to Puravin Kaatru what action will it do. Let it be. Thinking and realizing that it earlier had it and sustained, it prepared to send the force. Immediately an indicative vibration was given that so much force can be sent to Puravin Kaatru.
వెంటనే ప.పరమాణు సరి అని ఒప్పుకొని, దీని కొఱకు ఎంతటి ఫోర్సు అవసరమగునో పరిశీలించినది. అందులో, ఒక రే నకు వేయి చిన్న రేస్ ఉన్నవి. ఆ మాదిరిగా వేయి రేస్ నకు ఎంతటి బలము ఉండి ఉండును. అందువలన పది లక్షల నలభై కోట్ల ఫోర్సు యొక్క అవసరము ఉన్నది. ఇంతటి ఫోర్సును పురవిన్ కాట్రూనకు ఇచ్చినచో, ఇది ఎటువంటి చర్యలు చేపట్టును. ఏమైనా అవుగాక. గతములో తన వద్ద ఇటువంటిది ఉండి ఉన్నదని యోచన చేసి తెలిసికొని ఫోర్సును పంపితకు సిద్ధమయినది. వెంటనే అటువంటి ఫోర్సును పురవిన్ కాట్రూ నకు ఇవ్వబడుననుటకు గుర్తుగా ఒక అదురుపాటును కలిగించినది.

Immediately Puravin Kaatru brushed aside the small nerves present there and asked for the force to be sent by giving an indicative vibration.
వెంటనే పురవిన్ కాట్రూ, అందులో ఉన్న చిన్న చిన్న నరములన్నింటిని ప్రక్కలకు త్రోసివేసి ఫోర్సును పంపమని తెలుపుటకు గుర్తుగా ఒక అదురుపాటును కలిగించినది.

Immediately entire force arrived in a circular motion with high speed to the earmarked place.
వెంటనే అత్యంత వేగముగా, వర్తులాకార మార్గములో, నిర్దేశించబడిన ప్రదేశమునకు ఒక ప్రదక్షిణము సలిపి ఫోర్సు అంతయూ వచ్చి చేరినది.

Immediately, after the bulb and other similar objects were first softened, each ray was separated, softened, and purified. Without leaving even a tiny nerve, entire portion was purified.





వెంటనే బల్బ్, మొదలగు వస్తువులన్నీ ముందుగా మెత్తపరచబడి వెలికి తీయబడిన తరువాత ఒక్కొక్క రే ను వేరు పరచి, మెత్తపరచి, శుద్ధపరచి, ఆ తరువాత ఒక్క తునకను కూడా వదలకుండా నరములన్నింటిని సంపూర్ణముగాశుద్ధపరచుట జరిగినది.

Later forces started interacting with each other.
అటు పిమ్మట ఫోర్సులు ఒకదానితో మరొకటి సంభాషించుకొనసాగినవి.

We are very highly praiseworthy forces. With the force given to this sahasraara, all the lokas can be destroyed. Like this they interacted.
మనము అధిక శ్లాఘనీయమైన ఫోర్సులము. ఇక్కడి సహస్రారనకు ఇవ్వబడిన ఫోర్సు వలన లోకములన్నీ లేకుండా పోగలవు కదా అని పరస్పరము సంభాషించుకొనసాగినవి.

Later, observing forces Puravin Kaatru asked – Do not feel uncomfortable seeing this single force. I have performed threefold tasks like this within one minute together with Pa.Para. Saying like this, it asked them to strengthen immediately and quickly.
తదుపరి, అట్టి ఫోర్సులను చూచిన పురవిన్ కాట్రూ, ఈ ఒక్క ఫోర్సును చూచి మీరు ఎట్టి అసౌకర్యమునకు గురికాకండి. నేను ఇటువంటి దానికి మూడు రెట్లు, ఒక్క నిమిషములోనే ప.పర తో కలసి ఎన్నో చర్యలను చేపట్టి ఉన్నాను అని తెలుపుచు వెంటనే, శీఘ్రముగా గట్టిపరచుతాను చేయమని పలికినది.

Immediately by giving a momentum it reduced five small parts in each ray and by strengthening, it caused each force in them to run away. Thereby Puravin Kaatri alone remained there.
వెంటనే ఒక వేగమును ఇచ్చుట ద్వారా ఒక్కొక్క **రే** ను ఐదు చిన్న భాగములుగా చేసి, వాటిని గట్టిపరచి, వాటిలో ఉన్న ఒక్కొక్క ఫోర్సును వెళ్లిపోయేలా చేసినది. అందువలన పురవిన్ కాట్రూ మాత్రమే అక్కడ మిగిలి ఉన్నది.

